నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు | నంద్యాల

సోమవారం | 14 ఏప్రిల్ 2025 పేజీలు 8






# టీటీడీ గోశాలపై అసత్య ప్రచారాలు చేయొద్దు

◆ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడటంతగదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆవుల మరణాలపై భూమన వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి టి.జి భరత్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తితిదే పవిత్రతను కాపాడేందుకు ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి అవాస్తవాలను ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయన్నారు. ఇది గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టంగా తెలుస్తుందన్నారు. టీటీడీ గోశాలలో

మిగతా 2లో



మాట్లాడుతున్న మంత్రి టి.జి భరత్

➲ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

➲ రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బిటి.నాయుడుకు ఆత్మీయ సన్మానం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండ గుర్తింపు ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బిటి నాయుడుకు ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి తరుపున జిల్లా పరిషత్ హాల్‌లో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కెఈ శ్యాంబాబు, పార్థసారథి వాల్మీకి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు బిటి నాయుడుకును సన్మానించారు.

మిగతా 2లో



బిటీ నాయుడును సన్మానించిన దృశ్యం

# పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు



సభలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

## సన్‌షైన్ స్టార్ అవార్డుకు ఎంపికైన

# ముగ్గురు విద్యార్థినీలు

● ఏప్రిల్ 15న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం

● ఇంటర్‌లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినీలు



హరిత



సునీత



మానస

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన ఇంటర్మీడియట్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా కెజీబివీలలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి కావడం గర్వకారణం. ఈ మేరకు కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు ఆదివారం ప్రతిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని గూడూరు కెజీబివీలో ఎంపిసి చదువుతున్న బోయ హరిత, పంచలింగాల కెజీబివీలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న తెలుగు మానసలు రాష్ట్ర స్థాయిలో కెజిబివి కేటగిరిలో అత్యధిక మార్కులు సాధించారు. దీంతో వారిని రాష్ట్ర ప్రభుత్వం సన్ షైన్ స్టార్ అవార్డుకి ఎంపిక చేయడంతోఎంపిసి

మిగతా 2లో

# రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

● పరికరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వండి

● రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు దాదాపు 1500మంది రోగులు వస్తుంటారని వచ్చే రోగులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమ ఇటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు శ్రీదేవి,

మిగతా 2లో



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

# తర్తూరు రంగనాథస్వామి రథోత్సవంలో అపశృతి



■ తర్తూరు టోల్ గేట్ దారుడు శంకర్ పై జూపాడుబంగ్లా ఎస్సై దాడి

■ మండ్ర ,ఎమ్మెల్యే.. ఆర్డీవోల వాహనాలను అడ్డుకున్న బాధితులు

■ న్యాయం చేయాలంటూ రహదారిపై ధర్నా

■ పాత్రికేయుని పై దురుసుగా ప్రవర్తించిన ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్

**నందికొట్కూరు ( మిడుతూరు)మేజర్ న్యూస్ :** రాయలసీమ జిల్లాలో అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీరంగనాథ స్వామి రథోత్సవానికి ముందు అపశృతి జరిగింది. వివరాల్లోకి వెళితే జూపాడు బంగ్లా మండలంలోని తర్తూరు రంగనాథ స్వామి దేవాలయం వాహనదారుల టోల్‌గేట్ వేలంపాటలో మండ్లెం గ్రామానికి

మిగతా 2లో

## అంగరంగ వైభవంగా

# శ్రీ లక్ష్మీ రంగనాథస్వామి రథోత్సవం

● వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు

● స్వామి వారి నామస్మరణతో మారుమ్రోగిన తిరుణాల

● శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి రథం లాగి ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త,మాండ్ర

● రాయలసీమలోనే తర్తూరు జాతర ఓ ప్రత్యేకం..



శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి



శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి రథోత్సవ దృశ్యం

# వైసిపి అధికార ప్రతినిధిగా కటికె గౌతమ్ నియామకం



కటికె గౌతమ్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం కేంద్ర కార్యాలయం నుండి కర్నూలు జిల్లాకు చెందిన మాజీ రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కటికె గౌతమ్‌ను వైసిపి అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కటికె గౌతమ్ కోడుమూరు నియోజకవర్గం గార్గేయపురం గ్రామ నివాసి కాగా 2013నుండి వైసిపి పార్టీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థి విభాగానికి నాయకత్వం వహించి తనదైన శైలి వాక్చాతుర్యంతో అప్పటి ప్రభుత్వాలను విద్యార్థి ఉద్యమాలతో, నిరసన ర్యాలీలతో విద్యార్థి హక్కుల సాధనకై పోరాటాలు చేసి జిల్లా పార్టీ పెద్దల దృష్టిలో ఉండగా వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అరెకటిక కార్పొరేషన్ చైర్మన్‌గా జిల్లా నుండి ప్రతిపాదనలు పంపగా పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర డైరెక్టర్‌గా ఎన్నికైన విషయం విధితమే. కాగా ఇప్పుడు కటికె గౌతమ్‌ను రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధిగా ఎంపిక చేయడంతో జిల్లా పార్టీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. గౌతమ్ మరింత చురుగ్గా ఎన్నో ఉద్యమాలు చేసి పార్టీ విధివిధానాలు కూటమి ప్రభుత్వ తప్పులను ఎండగట్టి విద్యార్థులను పార్టీకి దగ్గర చేయాలన్నారు. వారికి అండగా నిలవడానికి తమవంతు సహకారం ఉంటుందని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, జిల్లా విద్యార్థి విభాగం నాయకులు, రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థులు గౌతమ్‌ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బొమ్మల సత్రం వార్డ్ వైసీపీ ఇన్‌ఛార్జీ ఖాసీం మృతి

**ఖాసీం కుటుంబ సభ్యులను పరామర్శించిన శిల్పా రవి, దాల్ మిల్ అమీర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** బొమ్మల సత్రం సీనియర్ వైసీపీ నాయకుడు వార్డ్ ఇన్చార్జి ఖాసీం ఆదివారం మృతి చెందారు. ఖాసీం కుటుంబ సభ్యులను నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాసీం కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# పూలే చిత్రాన్ని అడ్డుకోవడం దారుణం




**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మహాత్మ జ్యోతిబా పూలే చరిత్రను యధాతథంగా వాస్తవ చరిత్రగా నిర్మించిన పూలే చిత్రాన్ని రిలీజ్ కాకుండ అడ్డుకోవడం దారుణమని ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీ మహిళా ఐక్యవేదిక నాయకురాళ్లు పట్నం రాజేశ్వరి,నంది విజయలక్ష్మిలు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ బ్రాహ్మణ ఆధిపత్యాన్ని చీల్చి చెండాడిన మహాత్మ జ్యోతిబా పూలే చిత్రాన్ని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాశ్మీరీ ఫైల్స్, కేరళ ఫైల్స్, రజాకార్ లాంటి మత విద్వేషాలను రెచ్చగొట్టే కల్పిత సినిమాలకు పన్నులు మాఫీ చేస్తూ రాయితీలు కల్పించి సినిమాలను పన్నులు మాఫీ చేస్తూ రాయితీలు కల్పించి సినిమాలను రిలీజ్ చేస్తూ, మరోపక్క సమాజానికి ఎటువంటి మెసేజ్ లేనటువంటి అశ్లీల సినిమాలను విడుదల చేస్తున్న టువంటి ప్రభుత్వాలు మరియు సెన్సార్ బోర్డు వారు వాస్తవ చరిత్రతో తీసినటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రాన్ని అడ్డుకోవడం బహుజనులను అవమానించడం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జ్యోతిబా పూలే చిత్రాన్ని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలి

**:– వైసిపి వాలంటీర్ల జిల్లా విభాగపు అధ్యక్షులు హనుమంతు**



హనుమంతును సన్మానించిన కార్యకర్తలు

**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** వైసిపి పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని వైసిపి వాలంటీర్ల విభాగపు జిల్లా అధ్యక్షులు, ఎంపిపి గౌరవ సలహాదారుడు ఆర్ హనుమంతు అన్నారు. వైసిపి వాలంటీర్ల విభాగపు జిల్లా అధ్యక్షులుగా హనుమంతు ఎన్నిక కావడంతో పాటు ఇటీవల జరిగిన ఎంపిపి ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి రామాంజనమ్మ ఎంపిపిగా విజయం సాధించడంతో ఆయనను ఆదివారం వివిధ గ్రామాల నుండి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉండాలని, కార్యకర్తలకు కూడా నాయకులు అండగా ఉండాలని ఆయన కోరారు. వైసిపి కార్యకర్తలకు అండగా ఉండేందుకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వైసిపి నాయకులు అండగా ఉంటారని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలు భరోసా ఇచ్చినట్లు ఆయన కార్యకర్తలకు తెలిపారు. కావున కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్ రామాంజనమ్మ, సర్పంచ్ పుష్పవతి, వైసిపి నాయకులు గుటిపల్లె రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21న ఎద్దుల బండలాగుడు పోటీలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 21వ తేదీన అంతర్‌రాష్ట్ర పాలబండ ఆరుపళ్ల విభాగము ఎద్దుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలుగు బాపిస్టు సంఘం యొక్క సంఘ కాపరులు సంఘ పెద్దలు యొక్క సంఘ కాపరులు, సంఘ పెద్దలు తెలిపారు. మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఎద్దులకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని మొదటి బహుమతి రూ. 60వేలు, రెండో బహుమతి రూ. 40వేలు, మూడో బహుమతి రూ. 30వేలు, నాల్గో బహుమతి రూ. 20వేలు, ఐదో బహుమతి రూ. 10వేలు, ఆరో బహుమతి రూ. 8వేలు దాతల సహకారంతో అందించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 8464815832, 9618622351, 9949774147, 9701519404, 8309520687లను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకోవాలి

**:– యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు**



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బడిని కాపాడుకోవాలని అందుకు ఉపాధ్యాయులంద రు పోరాడాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం యుటిఎఫ్ కర్నూలు జిల్లా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. తొలుత సి క్యాంప్ నుంచి యుటిఎఫ్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ భవన్ వద్ద యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె సురేష్ కుమార్ అధ్యక్షతన విద్యారంగ సవాళ్లు-కర్తవ్యాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె సురేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్‌లు మాట్లాడుతూ ఎన్ఇపి ప్రశ్నించేతత్వం లేకుండ చేస్తుందన్నారు. పాలకవర్గ ప్రయోజనాల కోసమే విద్యారంగంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. విద్యారంగ సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా ఉండాలన్నారు. అలాగే వెంటనే 12వ పిఆర్‌సి కమీషనర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జయచంద్రారెడ్డి, లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్షులు యుఆర్‌వి రవికుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహులు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎంవి రమణయ్య, సుబ్బారెడ్డి, పూర్వ సహాధ్యక్షులు నాగమణి, పూర్వ కార్యదర్శి కోటేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎకరాల్లో మొక్కజొన్న అగ్నికి ఆహుతి

**రూ. రెండు లక్షల ఆస్తి నష్టం**



అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకొని మొక్కజొన్న పంట పూర్తిగా నాశనం అయింది. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన రైతు శ్రీరాములు తనకు ఉన్న రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసుకున్నాడు. అయితే ఆదివారం పంటకు నిప్పంటుకోవడంతో ఈ అగ్నిప్రమాదంలో పంట మొత్తం అగ్నికి ఆహుతై పోయింది. దీంతో దాదాపు రూ. 2లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని రైతు శ్రీరాములు వాపోయారు. ప్రభుత్వమే నాపై దయ ఉంచి అందుకు పరిహారం అందించాలని రైతు వేడుకున్నారు.

# ఘనంగా సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారం

- మట్టలతో భారీగా క్రైస్తవ సోదరులు
- ప్రసంగించిన రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచం వ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే కు ముందు వచ్చే ఆదివారాన్ని ఫామ్ సండే లేదా మట్టల ఆదివారంగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటారని గార్గేయపురం ఫాస్టేట్ చైర్మన్ రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలో వడ్డెమాన్ సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్గేయపురం ఫాస్టేట్ చైర్మన్ రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు ప్రసంగిస్తూ ఆదివారానికి ముందు వచ్చే యేసు ప్రభువు యెరుషలేము లోకి గాడిద మీద ప్రవేశించిన రోజున యెరుషలేము ప్రజలు దారి పొడుగునా ఖర్జూర మట్టలు,ఈత మట్టలు ,బట్టలు పరచిరి,దావీదు కుమారునికి జయము హొసన్నా ..హొసన్నా అని కేకలు వేస్తు యెరుషలేము లోకి ప్రవేశించినారు .ఆ రోజును పురస్కరించుకుని ఈనాడు క్రైస్తవులు మందిరాలలో ఆరాధన అనంతరం ఈత మట్టలు చేత పట్టుకొని ఆలయం చుట్టు తిరుగుతు దావీదు కుమారునికి జయము హొసన్న ప్రభు పేరట వచ్చేవాడు స్తుతింపబడును గాక అని నినాదాలు చేస్తారు.ఇ పండుగను యేసుక్రీస్తు వారు సిలువకు అప్పగించడానికి ముందు యెరుషలేములో జరిగిన ఒక( లేఖనాల నెరవేర్పు)సంఘటన, ఈనాడు క్రైస్తవులు గుడ్ ఫ్రైడే కి ముందు ఆదివారాన్ని మట్టలా ఆదివారం గా ఆరాధనలు జరుపుతు ఆచరిస్తున్నారు. ఈ ప్రార్థనలో సంఘ కాపరి సగినేల యాకోబు , మాజీ సంఘ కాపరి పబ్బతి సంజన్న సీఎస్ఐ సంఘస్తులు సగినేల బ్రదర్స్, తిరుపాలు, సుబ్బన్న, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# డివైడర్‌ను ఢీకొని ఉద్యోగి మృతి



మహమ్మద్ బాషా(ఫైల్ ఫోటో)

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వడ్డేగేరిలో నివాసముంటున్న మహమ్మద్ బాషా(38)అనే కాంట్రాక్ట్ ఉద్యోగి ఆదివారం సుంకేసుల రోడ్డులోని స్మశానవాటిక వద్దనున్న డివైడర్‌ను ఢీకొని మృతిచెందాడు. 2వ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు మహమ్మద్ బాషా జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి టోల్‌గేట్ వద్దకు వెళ్లి తన ద్విచక్ర వాహనంలో కర్నూలుకు తిరిగి వస్తుండగా సుంకేసుల రోడ్డులో ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటిక దగ్గర కుక్క అడ్డం రావడంతో దానిని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు, బంధువులు వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతిచెందాడు. అతని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం | 14 ఏప్రిల్ 2025

# ఘనంగా మట్టలాదివారం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలో మట్టలాదివారం పర్వదినాన్ని మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సి ఎస్ ఐ, మార్తమా, ఆర్.సి.యం, ఇతర ప్రైవేట్ చర్చిలలో ఆయా చర్చిల సోదరుల ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జయోత్సాహంతో మట్టలను చేత పట్టుకొని హొసన్నా జయం, హొసన్నా జయం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జయోత్సవం నిదర్శనంగా క్రైస్తవులందరూ మట్టలు పట్టుకొని ఏసుప్రభును ఆరాధించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవరెండ్ సంజీవరాయ్, సంపత్ కుమార్, ఆనంద్ రాజ్, ఇతర చర్చి ఫాదర్ లు బ్రదర్ లు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. క్రైస్తవులందరూ సహనము సమాధానంతో ఏసుక్రీస్తు బోధనలో నడవాలని సూచించారు. మట్టలాదివారానికి నిదర్శనంగా జయము, భయము, వినయంతో కూడిన హృదయాలు కలిగి ఉండాలని వారు బోధించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈరోజు నుండి ఈ వారం అంతటిలో ఏసుక్రీస్తు సిలువ మరణం పొందిన దినాలుగా గుర్తించి ఈరోజుకు ఒక ఆధ్యాత్మిక ముతో కూడిన అర్థంఉంటుంది అన్నారు. ప్రభువుకు దగ్గరగా జీవించాలని ప్రతి ఒక్కరిని కోరారు. మట్టల ఆదివారపు పర్వదినాన్ని క్రైస్తవులు భక్తితో జరుపుకునే తన నిదర్శనను చాటుకున్నారు.



# పేదింటి ఆణిముత్యం

**– ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ముస్లిం బాలిక**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలోని కటిక ముస్లిం వారికి చెందిన కటికె ఆయేషా అనే బాలిక ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక ప్రతిభ కనబర్చి 1000మార్కులుకుగాను బైపిసి గ్రూపుకు చెందిన ఈ బాలిక 976మార్కులు సాధించి మండలంలో రెండవ టాపర్‌గా నిలవడం జరిగింది. తల్లి దండ్రులు కటిక రసూల్ కూతురు అయిన ఆయేషా 10వ తరగతి పరీక్షల్లో కూడా అత్యధిక మార్కులు సాధించడంతో తండ్రి కర్నూలులో ఓ ప్రైవేటు కాలేజీలో చేర్పించడం జరిగింది. 10వ తరగతి పరీక్షల్లో 600మార్కులుకుగాను 570మార్కులు రావడంతో ఎలాగైనా తన కూతురుని బాగా చదివించుకోవాలని తండ్రి రసూల్ కష్టపడి చదివించడంతో ఆ బాలిక తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావడం జరిగింది. ముస్లింలలో చాలా తక్కువగా చదువుకున్న మహిళలు ఉండడం జరుగుంది. అయితే కటిక వృత్తిని కొనసగిస్తూ తన బిడ్డను చదువించుకోవాలని డాక్టరో.. కలెక్టరో..చేయాలని ఆశయంతో చదివిస్తున్నాని తండ్రి రసూల్ విలేకర్లకు తెలిపారు. మంచిమార్కులు రావడంతో ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.


తల్లిదండ్రులతో ఆయేషా

## బైపిసి విభాగంలో సత్తా చాటిన
# శ్రీసుధ జూనియర్ కళాశాల విద్యార్థినీ

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం గత రెండురోజుల క్రితం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని శ్రీసుధా జూనియర్ కళాశాల విద్యార్థినీ ఎస్.శైలజ సీనియర్ బైపిసి విభాగంలో 987 మార్కులు సాధించింది. దీంతో ఆదివారం విద్యార్థినీ ఎస్.శైలజను శ్రీసుధ జూనియర్ కళాశాల యాజమాన్యం సుదర్శన్, వేణుగోపాల్, సూర్యనారాయణ, శ్రీరాములు, విద్యార్థినీ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ తండ్రి వెంకటనాయునిపల్లె చిన్నరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థినీ ఎస్.శైలజను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

# ఇంటర్ ఫలితాలలో ఎస్ డి ఆర్ ఆకాంక్ష విద్యార్థుల విజయభేరి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాలలో ఎస్‌డిఆర్ ఆకాంక్ష కళాశాల విద్యార్థులు విజయ భేరి మ్రోగించారు.జూనియర్ ఎం పి సి విభాగములో జి. కావలి జీవన464, ఎం కిషోర్ కుమార్ రెడ్డి 460, జూనియర్ బైపిసి విభాగములో జి. హేమ సుజన 432, ఎం.మణిదీపిక,432 మరియుసి.రిషిత 431 మార్కులతో సీనియర్ ఎంపిసి విభాగములో ఎస్ ఎం డి సాజీద్ 985, కె. దుర్గా చరిత – 984,సీనియర్ బైపిసి విభాగములో జి. జాజిఓలివారత్న – 981 మరియు డివి సాయి కార్తిక్ రెడ్డి 979 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.జూనియర్ ఎంపిసి విభాగములో 450 మార్కులకు పైగా 36మంది 400 పైగా 62 మంది విద్యార్థులు మరియు జూనియర్ బైపిసి విభాగములో 420 మార్కులకు పైగా 22 మంది 400 పైగా 34మంది విద్యార్థులు మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగములో 950 మార్కులకు పైగా 45 మంది, 900 మార్కులకు పైగా 73 మంది విద్యార్థులు మార్కులు సాధించడం జరిగింది.ఈ సందర్భముగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరియు ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను కళాశాల చైర్మన్ యస్. కొండారెడ్డి అభినందిచారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలన్నారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం మాకు బోధించిన అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని తెలిపారు.అందుకు కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో నేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలలో నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ యస్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. కళాశాలలో నిర్వహించిన విజేతల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థులు అఖీల్ 976, సానియా 951, తబస్సుమ్ 938, సుహానా 923, జగదీశ్ 922, హరిణి 921, నస్రీన్ 914, నసీమా 909, శివకుమార్ 904, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో షేక్ అర్సియా 431, ఉమర్ 420, బైపీసీలో మునీరా 399, సీఈసీ 469, సిద్దిక్ 465, జస్వంత్ 458, తహస్సేన్ 455, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో షాజియా 457, జువేరియా 440, ఆసిఫ్ 437, బెహరూన్‌బీ 426, అస్మా 424వంటి అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ ఇంతియాజ్ అహమ్మద్

# శ్రీ లక్ష్మీరంగనాథ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే లబ్బి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తర్తూరు శ్రీ లక్ష్మీరంగనాధ స్వామి వారిని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం శ్రీ లక్ష్మీరంగ నాధ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి చేరుకున్న లబ్బి వెంకటస్వామికి ఆలయ ఈఓ సాయికుమార్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ తర్తూరు తిరుణాల అంటేనే రాయలసీమలో ఎంతో పేరుగాంచి ప్రసిద్ధి పొందిందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తిరుణాలలో పాల్గొంటారని అన్నారు. స్వామి వారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. స్వామి వారి కృప నియోజకవర్గం ప్రజలు, రైతుల మీద ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. లబ్బి వెంట నాయకులు మహేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, నాగిరెడ్డి, సిపిఐ నాయకులు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


స్వామి వారి సన్నిధిలో లబ్బి వెంకటస్వామి

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు, నేర చరిత్ర గల వారికిచ, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ గోపినాథ్

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు.. గిత్త

- పట్టణ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుదాం
- శానిటేషన్ సక్రమంగా చేయాలి
- సామాన్యుడిలా హొటల్లో టీ తాగిన ఎమ్మెల్యే
- పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటా
- 13వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** వేసవిలో నందికొట్కూరు పట్టణంలోత్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఆదివారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎస్. బేబీతో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డుల్లో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడుతూ వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. నీరుసక్రమంగా వస్తుందా,శానిటేషన్ చేస్తున్నారా అంటూ ఎమ్మెల్యే ఆరా తీశారు.దీంతో కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో త్రాగునీటి సమస్య ఉండేదని , కూటమి ప్రభుత్వం వచ్చాక త్రాగునీటి సమస్య తీరింది అన్నారు. అంతేగాక రోడ్లు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ మీకు జీతాలు సక్రమంగా అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే టీ దుకాణంలో సామాన్యుడిలా టీ తాగుతూ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ కాలనీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇదేం కర్మ బాబు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ,వంటి కార్యక్రమాలు చేపట్టి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నానని నేడు సమస్యలను పరిష్కరించేందుకు వార్డు పర్యటన మొదలు పెట్టానని తెలిపారు.అంతేకాక పట్టణంలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉండకూడదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని,శానిటేషన్ సక్రమంగా చేయాలని సూచించారు. పట్టణ ప్రజలకు కావాల్సింది పరిశుభ్రత మరియు త్రాగునీరు రెండిటికీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు స్థానికుడని నన్ను గుర్తించి దాదాపు నాలుగు వేల ఓట్ల మెజార్టీ గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల రుణం తప్పక తీర్చుకుంటానన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పార్టీ అజెండాగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం పారడైజ్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న నూతన బోరును పరిశీలించి త్వరగా పూర్తిచేసి వార్డు కాలనీ వాసులకు నీళ్లు అందించాలని కమిషనర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబీ, 13వ వార్డు కౌన్సిలర్ శాంతకుమారి, వార్డు ఇంచార్జ్ పాతకోట రమేష్, పట్టణ టిడిపి కన్వీనర్ భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్,తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు లాయర్ జాకీర్ హుస్సేన్, ముర్తుజావలి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఎండి జమీల్,శ్రీకాంత్ గౌడ్, మల్లికార్జున రెడ్డి, భరత్, యేసేపు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీవనం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం

**గోవింద నామస్మరణతో మారుమ్రోగిన రామళ్ళకోట గ్రామం**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో ఈనెల 6వ తేది నుండి 14వ తేది వరకు దాతలు, భక్తుల సహకారంతో శ్రీవనం లక్ష్మివేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం గోవింద నామస్మరణతో శ్రీ వనం వేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని కొప్పురపు రామయ్యశెట్టి కుమారులు, దాదిరెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి, దాదిరెడ్డి జగన్నాథరెడ్డిలచే నిర్వహించారు. ముందుగా గ్రామ పెద్దలు, ప్రజలు రథోత్సవం దగ్గరకు చేరుకొని పూజలు నిర్వహించి, మేళతాళాలతో శ్రీవనం లక్ష్మివేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని ముందుకు లాగారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ తన పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల, ఎంపిటిసి కొత్తూరు నాగలచ్చుమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ పి.ఎల్లయ్య, దేవస్థానం కార్యాలయ నిర్వహణఅధికారి బి.ఆంజనేయులు, గ్రామ నాయకులు మాధవస్వామి, రామస్వామి, రామకృష్ణఆచారి, రాధాకృష్ణారెడ్డి, రామయ్యశెట్టి, కృష్ణారెడ్డి, బజారు, గ్రామపెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, గ్రామప్రజలు

# సుంకాలు మేము కట్టలేం..

**చిరువ్యాపారస్తుల నుండి అధిక వసూళ్ళు**
**గెజిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్**
**సుంకాలు వసూళ్ళు చేసే వారిపై చర్యలు తీసుకోండి**
**చిన్నవ్యాపారస్తులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** 2025 సంవత్సరానికి సంబందించి, వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో వేలం పాట పాడిన వారు మా నుండి అధిక వసూళ్ళకు పాల్పడుతున్నారని, ఈ సుంకాలను మేము కట్టలేమని చిన్నవ్యాపారస్తులు వాపోయారు. ఆదివారం సుంకాలను వసూళ్ళు చేయడానికి వచ్చిన వేలంపాటదారులను చిన్నవ్యాపారస్తులు సుంకాలు ఇచ్చేది లేదని, గత ఏడాది రూ.100లు మాత్రమే ఇచ్చేవారమని, అయితే 2025 సంవత్సరంలో వేలం పాటలో అధికంగా పాటపాడి, ఇప్పుడు మా నుండి అధికంగా రూ.200లు సుంకాలు వసూళ్ళు చేయడం దారుణమని వాపోయారు. వేలం పాట యందు పాడిన వేలానికి సంబందించిన గెజిట్ బోర్డులను గ్రామ పంచాయితీ వారు ఏర్పాటు చేయాలని కోరారు. వీధులు తిరుగుతూ, వారపు సంతలో మాత్రమే వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇలాంటి మా దగ్గర అధికంగా వసూళ్ళు చేసి, విచ్చలవిడిగా సుంకాలను వసూళ్ళు చేయడం దారుణమన్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు చిన్న వ్యాపారస్తుల నుండి సుంకాలను వసూళ్ళు చేయడంలో మమ్ములను పిండేస్తున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకాలు తగ్గిస్తే చిన్న వ్యాపారస్తులు ఎక్కువగా మార్కెట్లో విక్రయాలు చేసుకోవడానికి వస్తారని, ఈ విధంగా సుంకాలను అధికంగా వసూళ్ళు చేస్తే గ్రామ పంచాయితీకి వచ్చే ఆదాయంలో నష్టం వాటిల్లుతుందన్నారు. కావున అధిక సుంకాలను వసూళ్ళు చేసే వేలంపాటదారులపై చర్యలు తీసుకొని చిన్నవ్యాపారస్తులను కాపాడాలని కోరారు.



అధిక సుంకం ఇవ్వలేమంటూ వాగ్వివాదం చేస్తున్న చిన్న వ్యాపారస్తులు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళన దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** క్రమశిక్షణ పట్టుదల ఉంటే విజయం సాధించు వచ్చునని ఇంటర్మిడియట్ బోర్డు కర్నూలు జిల్లా ఆర్.ఐ.ఒ గురువయ్యశెట్టి తెలిపారు. ఆదివారంనాడు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1991 – 1993 ఇంటర్మిడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి అధ్యాపకులు ఫిజిక్స్ లెక్చరర్ శ్రీరాములు, ఇంగ్లీషు సీతారామయ్య, శ్రీనివాసులు, కెమిస్ట్రీ క్రిష్టప్ప, జులాజి రామూర్తి, బషీర్ అహ్మద్, కర్నూలు జిల్లా ఆర్.ఐ.ఒ గురువయ్య, విజయలక్ష్మిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇంటర్మిడియట్ బోర్డు కర్నూలు జిల్లా ఆర్.ఐ.ఒ గురువయ్య శెట్టి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల ఉంటే దేనిలోనైనా విజయం సాధించువచ్చునని గురువుల సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దినప్పుడే వెలుగులోకి వస్తుందని విద్యార్థులు మంచిస్థాయిలో ఉంటే అధ్యాపకులకు సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అధ్యాపకులు తమ జీవి తంలో జరిగిన సంఘటనలు, విద్యార్థులు ఉన్నతస్థాయికి వచ్చిన విష యాలను వివరించారు. విద్యార్థులు అలనాడు జరిగిన సంఘటనలను జ్ఞాపకాలను తెచ్చుకున్నారు. పూర్వ విద్యార్థులు మద్దయ్య, జగన్నాథ రెడ్డి, షేక్ సుబాని, రజినీకాంత రెడ్డి, అశోక్, బొబ్బల రామమద్దిలేటి రెడ్డి, బొబ్బల మోహన్ రెడ్డి, ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రావు, దస్తగిరి, సంటెన్న, మధుసూదన్, సురేష్ , సుబ్బారెడ్డి, ఆర్.లక్ష్మి, రఫిక్యూర్ అహ్మద్, బషీర్ అహ్మద్, అన్వర్ హుసేన్, మద్దిలేటి, చెన్నకేశవ, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తేళ్ళపురిలో మంత్రి ఫరూక్ పర్యటన

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గోస్పాడు మండలంలోని తేళ్ళపురి గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన పనులు రోడ్లు, కాలువలు, పలు అభివృద్ధి పనులను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనిచేయలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన 10నెలలోనే అనేక అభివృద్ధి పనులు రోడ్లు, కాలువలు మంచినీటి వసతి వీధి దీపాలు లాంటి ఎన్నో అభివృద్ధి పనులను చేసిందన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని దీనికి ప్రజలు సహకారం అందించాలన్నారు. అలాగే నంద్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక పార్టీ టీడీపీ పార్టీ అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్‌రెడ్డి మనువడు కాటంరెడ్డి సూర్య వెంకటదేవాన్ష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో మంత్రి పాల్గొని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, టీడీపీ స్టేట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్, సర్పంచ్ కాటంరెడ్డి సుధామణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



తేళ్ళపురి గ్రామంలో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి ఫరూక్

## ఇంటర్ ఫలితాలలోసత్తా చాటిన న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని పద్మావతి నగర్ లో గల న్యూక్లియస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన 2025 మొదటి మరియు రెండో సంవత్సరం ఫలితాల్లోఅద్భుత ఫలితాలు సాధించి మరోసారి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్మురళీధర్‌రెడ్డిమాట్లాడుతూ తమ విద్యార్థులుఇటీవల ప్రకటించిన జె ఈ ఈ లో ఉత్తమ ఫలితాలతోపాటూ ఐపిఈలో కూడా సాధించిన అద్భుత ఫలితాలు తమకెంతో ఆనందం కలిగించాయని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను పుష్పగుచ్చాలతోఅభినందించారు. ఇంతటి గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను విద్యార్థులతల్లిదండ్రులను అభినందించారు. ఈఫలితాలు తమబాధ్యతను మరింత పెంచాయని తెలిపారు. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మమ్మల్ని ఆదరిస్తున్నతల్లిదండ్రుల కు పాఠశాల యాజమాన్యాలకున్యూక్లియస్‌కాలేజీ నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా ముందు కూడా తమ న్యూక్లియస్‌కళాశాల విద్యార్థుల ద్వారా మంచి ఫలితాలుసాధించడానికి, తల్లిదండ్రుల ఆశయాలు అందుకోవడానికిప్రయత్నిస్తామని తెలిపారు.

# పెద్దలు చిన్నారులైన వేళ

**– మిద్దూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం – పాఠశాలకు బీరువా బహూకరణ**
**– ఉపాధ్యాయులను సన్మానించిన ఆనాటి విద్యార్థులు**



పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

**మిద్దూరు, మేజర్‌న్యూస్ :** ఒక పాఠశాలలో ఆనాడు విద్యార్థులైన పిల్లలు నేడు జీవితంలో స్థిరపడిన తర్వాత విద్యార్థులుగా మారిపో యారు. ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులతో పంచుకున్నారు. చిన్న నాటి చదువుకునే సమయంలో పొందిన అనుభూతులను పంచుకున్నా రు. ఆదివారం పెద్దలు పిల్లలుగా మారి ఆట పాటలతో సరదాగా గడుపుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే.. మిద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1996 –1997 పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించు కున్నా రు. పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వారిలో అందుబాటులో ఉన్నవారంతా సమ్మేళనంలో పాలుపంచుకున్నారు. పాఠశాలకు తమ వంతుగా బీరువాను బహుక రించారు. ఆనాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శాలిరెడ్డి, వెంకట సుబ్బయ్య, లతీఫ్, చార్లెస్, దస్తగిరి, ఫాతిమా బీ, ఉమా మహేశ్వరరెడ్డిలు సమ్మేళనానికి హాజరై విద్యార్థులతో సరదాగా గడిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి జీవితంలో స్థిరపడటం తమకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యా ర్థులు యేసేపు, రఘుస్వామిరెడ్డి, రమణ, శ్రీధర్, స్వాములు, శివరాము డు, శ్రీ బాబులు మాట్లాడుతూ ఆనాడు ఉపాధ్యాయులు చెప్పిన, నేర్పిన విద్యాబుద్ధులే జీవితంలో స్థిరపడేలా చేశాయన్నారు. ఉపాధ్యాయులు తమకు అందించిన మంచి విద్యాభ్యాసంతోనే జీవితంలో రాణిస్తున్నామన్నారు. అనంతరం ఆట పాటలతో అలరించారు.

## ఇంటర్‌లో వాసవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం లోని వాసవి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం ఫలితాలలో ప్రభంజనం సృష్టించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాలలో ఆదివారం జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ ఆర్ఎస్ రమణ, రఘు రామ్‌లు మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం లో చంద్రకళ 437/470, శివాలహరి 418/470, బైపీసీ విభాగంలో సఫియా397/440.మహమ్మద్ 394/440, సిఈసి విభాగంలో సులోచన 465/500, అయేషా సిద్దిక 443/500.లు అలాగే ద్వితీయ సంవత్సరంఫలితాలలో ఎంపీసీ విభాగం నందు తెజేశ్వర్ 950/1000, వైష్ణవి 943/1000.బైపీసీ విభాగం నందు నాగేశ్వరి 943/1000,సఫియా 937/1000. సిఈసి విభాగం నందు జావిన్ 891/1000.వెంకటసుబ్బమ్మ లు ఫలితాలలో ప్రభంజనం సృష్టించారన్నారు. ఇంటర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ లు ఆర్ఎస్ రమణగుప్తా బడిగేంచుల రఘురామ్, కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు, సెక్రటరీ పుల్లారెడ్డి, సాగర్, విశ్రాంత అధ్యాపకులు రామకృష్ణ భగవాన్,తదితరులు అభినందించారు.



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Tenali Rama Krishna was very famous for his wit.**
In this sentence **Very - ? and His - ?** are...
1. Adverb, Adjective
2. Adjective, Adjective
3. Adjective, Pronoun
4. Adverb, Pronoun

**2. He had a huge garden in his back-yard.**
**Backyard -?**
1. Noun 2. Pronoun
3. Adverb 4. Adjective

**3. She had to draw water from a deep well to water the trees.**
**1. water - ? 2. water - ?**
1. Noun, Noun 2. Noun, Verb
3. Verb, Noun 4. Verb, Verb.

**4. While watering his garden, he saw two thieves hiding in the bushes.**
This is a/an :
1. Simple sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – Compound Sentence.

**5. He saw two thieves hiding in the bushes. Hiding - ?**
1. Gerund
2. Present participle – verb
3. Present Participle – adjective
4. Verbal Noun.

**6. Quickly he got an idea. (Quickly - ?)**
1. Adverb of manner
2. Adverb of Frequency
3. Adverb of place
4. Adverb of degree.

**7. I heard that a .................................. of thieves have entered the city.**
1. mob 2. Spectators
3. gang 4. squad

**8. Choose the word without suffix.**
1. famous 2. Kingdom
3. Gardens 4. Evening.

**9. All our valuable things ..................... (keep) in this box by us.**
1. Will keep
2. will have kept 3. will be kept
4. will be keeping.

**10. Choose the adjctive forming suffix among the following :**
1. –tion 2. –dom
3. –ful 4. –ness

**11. He was very famous for his wit and sense of humor.**
**Choose the incorrect statement regarding above sentence.**
1. This sentence has three nouns.
2. This sentence has two pronouns.
3. This sentence has two adjectives.
4. This sentence has one adverb.

**12. The students heard the conversation and became very happy.**
This sentence has :
1. Two main clauses
2. Two dependent Clauses.
3. One noun clause, one main clause.
4. One subordinate clause, one dependent clause.

**13. They waited patiently for Rama Krishna and his wife to put the box into the well.**
**This is a/an :**
1. Simple Sentence
2. Complex Sentence
3. Compound Sentence
4. Complex – compound Sentence.

**14. They packed the box. (Make it negative)**
1. They did not pack the box.
2. They did not packed the box.
3. They were not packed the box.
4. They had not packed the box.

**15. The couple entered .................. the house and slept.**
1. to 2. in
3. into 4. No preposition.

**16. After sometime, the audience rushed to the stadium.**
**After - ?**
1. Noun 2. Adverb
3. Preposition 4. Conjunction.

**17. They drew water from the well to get the treasure box ........................**
1. in 2. above
3. out 4. off

**18. They got the box. (Make it passive voice)**
1. The box was got by them.
2. The box is gotten by them.
3. They were gotten by the box,
4. The box had gotten by them.




**19. They were extremely shocked.**
**The word "Extremely" describes about :**
1. a noun 2. an adjective
3. a verb 4. an adverb

**20. Which of the following is a proper noun?**
1. Chocolate 2. Car
3. Samsung 4. Man

**21. What does not get a capital letter?**
1. Names of places 2. The word I
3. Names of holidays
4. All the middle of a sentence.

**22. Which plants are there?**
**"Which" in the above sentence is a/an :**
1. Pronoun 2. adverb
3. Adjective 4. Preposition.

**23. Do you have a bike?**
**make it negative.**
1. You have not a bike
2. Don't you have a bike?
3. Do you have not a bike?
4. You do not have a bike.

**24. What kind of .................... plant would you like to grow?**
1. a 2. an
3. the 4. No article.

**25. I want to reward both of you.**
**Both - ?**
1. Personal Pronoun
2. Indefinite pronoun
3. Relative Pronoun
4. Emphatic Pronoun

**26. Choose the suffix in the word "thieves".**
1. –s 2. –es
3. –ves 4. –eves.

**27. Thank you friends for helping my brother.**
The subject of the above sentence is :
1. you 2. I
3. friends 4. brother

**28. She says, "It will be safe here".**
Make it indirect speech.
1. She said that it would be safe there.
2. She said that it will be safe there.
3. She says that that will be safe there.
4. She tells that it would be safe there.

**29. Don't throw stones ........................ the dogs.**
1. to 2. at
3. in 4. on

**30. They were angry to see just some stones in the box. (some-?)**
1. Indefinite pronoun
2. Numerical adjective
3. Qualitative adjective
4. Quantitative adjective.

## ANSWERS

1.1, 2.1, 3.2, 4.1, 5.2, 6.1, 7.3, 8.4, 9.3, 10.3, 11.2, 12.1, 13.1, 14.1, 15.4, 16.3, 17.3, 18.1, 19.2, 20.3, 21.4, 22.3, 23.2, 24.4, 25.2, 26.3, 27.2, 28.3, 29.2, 30.2



**Karthik Nitturu**
English Faculty
Anantapur

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## డిసెంబరులో జరగనున్న పరీక్షల తేదీలు - వివరాలు

| నియామక పరీక్ష | నిర్వహణ తేదీ |
|---|---|
| క్లాట్ 2025 | డిసెంబరు 1 |
| ఐడీబీఐ బ్యాంక్ ఎగ్జికూటివ్ ఎగ్జామ్ | డిసెంబరు 1 |
| ఆర్ఆర్బి ఆర్పిఎఫ్ ఎస్సై ఎగ్జామ్ | డిసెంబరు 2,3,9,12,13 |
| యూబీఐ లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఎగ్జామ్ | డిసెంబరు 4 |
| ఏపీ ఎన్ఎంఎంఎస్ ఎగ్జామ్ | డిసెంబరు 8 |
| ఎస్ఎస్సి జూనియర్ హిందీ ట్రాన్స్లేటర్ ఎగ్జామ్ | డిసెంబరు 9 |
| ఎస్ఎస్సీ స్టెనోగ్రాఫర్ ఎగ్జామ్ | డిసెంబరు 10,11 |
| సీటెట్ డిసెంబరు 2024 ఎగ్జామ్ | డిసెంబరు 14 |
| ఐబీపీఎస్ స్పెషలిస్ట్ ఆఫీసర్ మెయిన్స్ | డిసెంబరు 14 |
| టీజీపీఎస్సీ గ్రూప్-2 ఎగ్జామ్ | డిసెంబరు 15,16 |
| ఆర్ఆర్బీ జూనియర్ ఇంజనీర్ ఎగ్జామ్ | డిసెంబరు 16,17,18 |
| ఆర్ఆర్బీ టెక్నీషియన్ (గ్రేడ్-1,3) ఎగ్జామ్ | డిసెంబరు 19,20,23,24,26,28,29 |
| తెలంగాణ ఎంపీహెచ్ఏ (ఎఫ్) ఎగ్జామ్ | డిసెంబరు 29 |

# ఇంటర్ ఫలితాల్లో మండల టాపర్లు వీరే


గాయత్రి 934 మార్కులు మోడల్ స్కూల్


హసీనా ఆర్సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల


913మార్కులు సాధించిన బి హరిత

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏపి మోడల్ స్కూల్‌కు చెందిన కె గాయత్రి ద్వితీయ సంవత్సరం 934/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆర్‌సి ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరానికి పి హసీనా సిఈసి గ్రూప్‌లో 916/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. కెజిబివి బాలికల కళాశాలలో 913మార్కులతో హరిత కళాశాల టాపర్‌గా నిలిచింది. శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏపి మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరంలో 64మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32మంది విద్యార్థులు పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 53మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44మంది విద్యార్థులు పాసయ్యారని ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్‌గా బైపిసి విభాగంలో కె గాయత్రి 934మార్కులు, ఎంపిసి విభాగంలో 932 మార్కులతో పి శాలిని, సిఇసి గ్రూపులో 918మార్కులతో జి హరికృష్ణ నిలిచారని తెలిపారు. ఆర్‌సి ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఎసి గ్రూపులలో మొత్తం 54మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21మంది ఉత్తీర్ణత సాధించారని, రెండో సంవత్సరంలో 28మంది విద్యార్థులకు గాను 19మంది విద్యార్థులు పాసయ్యారని, విద్యా సంవత్సరంలో సిఈసి గ్రూపులో పి హసీనా 916మార్కులు సాధించిందని, మొదటి సంవత్సరంలో ఎంపిసి గ్రూపులో ఎం మధుకుమార్ 390మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ గురువయ్యశెట్టి తెలిపారు. కెజిబివి బాలికల కళాశాలలో సెకెండ్ ఇయర్‌లో 6మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6మంది ఉత్తీర్ణులయ్యారని, మొదటి సంవత్సరంలో 27మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9మంది పాసయ్యారని, ద్వితీయ సంవత్సరంలో బి హరిత 913 మార్కులు, మొదటి సంవత్సరంలో పూజిత 444/500 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారని కెజిబివి ప్రిన్సిపల్ తెలిపారు. ఆర్ఐఓ గురువయ్య శెట్టి ఆర్సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్న కళాశాలలో మొదటి సంవత్సరంలో 33మంది, ద్వితీయ సంవత్సరంలో 9మంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడంపై గ్రామాలలోని ప్రజలు, విద్యార్థి సంఘాల నాయకులు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా మట్టల పండుగ


మట్టలను ఊరేగిస్తున్న సంఘ పెద్దలు, క్రైస్తవులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మంత్రాలయం, బూధూరు, చిలకలడోన, మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి, వగరూరు, తిమ్మాపురం, రాంపురం, నారాయణపురం, తదితర గ్రామాలతోపాటు గ్రామాల్లో ఆయా సంఘాల ఫాస్టర్ల ఆధ్వర్యంలో మట్టల పండుగ ఘనంగా నిర్వహించారు. చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మట్టలను చేతిలో పట్టుకొని గ్రామాల్లోని పురవీధులగుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## బిలేహాల్ లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** హోలహర్వి మండలంలోని బిలేహాల్ గ్రామంలో దళిత నాయకులు ప్రతిష్టించనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి తన వంతుగా టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిది బెంగుళూర్ కిషోర్ 5500 రూపాయలను విరాళంగా అందించా రు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ దళిత,గిరిజనలకు రాజ్యాంగంలో రిజర్వేషన్‌లను ఏర్పాటు చేసి అంటరాని తనాన్ని రూపుమాపిన నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో మహేష్, బిలేహాల్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న బెంగుళూర్ కిషోర్

# టీటీడీ గోమరణాలపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం గోమరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున్న అసత్య ఆరోపణలు చేసి మతవిధ్వేషాలను రెచ్చగొట్టే కుట్రగా ఉందని అలా చేయడం మానుకోవాలని టీడీపీఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై వైసీపీ పెద్ద మనిషి అసత్య ప్రచారాలు చేసి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. గోశాల్లో వంద ఆవులు చనిపోయాయంటూ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. వృద్దాప్యం వలన డెలవరీ సమయంలో వ్యాధుల వలన నెలకు 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయన్నారు. గతఐదేళ్లుగా గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. కరుణాకర్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు, ఎక్కడో వాటిని తెచ్చి చూపించడం మూర్ఖత్వమన్నారు. కరుణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా, టీవీ కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లను అమ్ముకోవడం,డాలర్లను మాయం చేయడం వంటి దుష్ప్రచారాలకు పాల్పడ్డారన్నారు. కరుణ సమయంలో స్వామి ప్రసాదాలను కూడ దారి మళ్లించి అసత్య ఆరోపణలకు పాల్పడిన చరిత్ర కరుణాకర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరవ రమాకాంతరెడ్డి, ఉలిగయ్య, లక్ష్మిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జీ

# స్వచ్ఛత కార్యక్రమం చేపట్టిన బీజేపీ నాయకులు



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న బీజేపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు ఆదేశానుసారం బీజేపి డోన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి, దీపాలు వెలిగించినట్లు బీజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాద్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజుల ఉషాలక్ష్మి, బీజేపి ఎస్సి మోర్చ అధ్యక్షులు భరణిరమేష్, బీజేపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు డి.దేవేంద్ర, బీజేపి డోన్ మండల అధ్యక్షులు బొంకూరి రవికుమార్, బీజేపి డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా భీరలింగేశ్వ ఉత్సవాలు

- మూడురోజులపాటు జరిగిన ఉత్సవాలు
- దేవాలయానికి ఎమ్మెల్యే విరాళం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీభీరలింగేశ్వరస్వామి ఉత్సవాలు మూడురోజులపాటు కొనిసాగాయి. ఈ మూడురోజులపాటు దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగింది. అలాగే ఆదివారం మూడురోజుల్లో భాగంగా కోసిగి జడేమల్లేశ్వరస్వామి ఉప్పరకరలింగేశ్వస్వామి, కుప్పగల్లు కొణిగి నూరప్పస్వామి, మణేకుర్తి అయ్యలప్ప స్వామి గట్టుబిక్షాలి కుణిశప్పస్వామి, కుంబుళూరు జయమల్లయ్యస్వామి అలాగే పార్వతీపురం అల్లయ్యప్పస్వామి వారి పల్లకోత్సవంతో ఊరేగింపుగా గ్రామ పురవీధులుగుండా ఊరేగించారు. కురువ సంఘాల ఆధ్వర్యంలో డ్రమ్స్‌తోను, మేళతాళాలతో ఊరేగించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాలమేరకు వైకాపా జిల్లాకార్యదర్శి మురళీరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, ధరణీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీ పెద్దలకు 20వేల రూపాయలు విరాళలంగా మురళీరెడ్డి అందజేశారు. అలాగే కురువసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుడిసె శివన్న, కర్నూలు జిల్లా కురువసంఘం నాయకులు బిఎన్‌టా కీస్ వెంకటేష్, శివరాం, నరసింహులు, గోవిందప్ప, చిన్నమహదేవ్, రమేష్, పూజారి మూకప్ప, భీరమల్లయ్య, మల్లికార్జున, ఉప్పరహాల్ మాజీ సర్పంచ్ ఈరన్న పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.


స్వామివారిని దర్శించుకున్న వైకాపా నాయకులు మురళీరెడ్డి


ఊరేగింపుగా వస్తున్న పల్లకోత్సవాలు

# వైభవంగా శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్థంభ స్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి, ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, జిల్లా కోశాధికారి కెసి నాగన్న, ఉమ్మడి జిల్లా గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పెద్దపాడు బీచుపల్లి జిల్లా నాయకులు బిసి తిరుపాల్, కల్లూరు మండల నాయకులు కురువ శేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం కృషి చేసిన కమిటీ సభ్యులకు, గ్రామ కులజులకు అభినందనలు తెలిపారు. శ్రీ బీరప్ప స్వామి విగ్రహ పత్రిష్ట సందర్భంగా స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజల్లో పాల్గొన్న కురువ సంఘం నాయకులు

# ముస్లీం అడ్వకేట్ ఫోరం ఆధ్వర్యంలో నిరసనలు

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో ముస్లీం న్యాయవాదులు ముస్లీం అడ్వకేట్ ఫోరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం వక్ఫ్ అమెండమెంట్‌కు వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు చేయాలని న్యాయ పోరాటం చేయాల్సి ఉందని తీర్మాణించారు. ముఖ్యంగా ఆదివారంనాడు పాల్గొన్న తీర్మాణంలో బనగానపల్లె మండల తహశీల్దార్‌కు మంగళవారంనాడు వినతీపత్రం అందించాలని తీర్మాణించారు. అదేరోజు ముస్లీం అడ్వకేట్ ఫోరం సమావేశం ఏర్పాటు చేసి బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లీం మత పెద్దలు మరియు అన్ని మతాలు రాజకీయ పార్టీలకు అతీతంగా పిలుపునిచ్చి ముస్లీం సమాజాన్ని కలుపుకొని న్యాయపోరాటం చేయాలని ర్యాలీలు నిర్వహించారు. తీర్మాణించారు. భవిష్యత్తులో ముస్లీం అడ్వకేట్ ఫోరం నుంచి వక్ఫ్ అమెండమెంట్ బిల్లు రద్దు చేసే వరకు పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ ఖైర్, బాబావళి, వాహిద్, ఖాజా హుసేన్, జాకీర్‌హుసేన్, జునైడ్, మగ్బుల్, సయ్యద్ మొహిద్దీన్, హుసేన్ బాష, అలీ బేగ్, ఉస్మాన్, రఫీ, జహీర్ ఇబ్రహీం, మహబూబ్ బాష , ఖాసీం, ముజఫర్, ముజాహిర్, మహబూబ్ బాష, షేక్షావలి పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

సూర్య www.suryaa.com

సోమవారం 14 ఏప్రిల్ 2025

# అంగరంగ వైభవంగా అభయాంజనేయ స్వామి రథోత్సవం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఆదివారం అభయాంజనేయ స్వామి రథోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా అభయాంజనేయ స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 5గంటలకు రథోత్సవ వేడుకలు అశేష భక్త జనం మధ్యం వైభవంగా జరిగాయి. అలాగే జాతర సందర్భంగా గ్రామంలో చెక్కభజన, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరవ సలహాదారుడు బైరపు మధుబాబు చౌదరి, సర్పంచ్ బైరపు విజయలక్ష్మి, మాజీ ఎంపిపి ఏంభాయ్ భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గోపాల్, విఆర్‌ఓ నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ చౌదరి, వైసిపి నాయకులు ఎం భాయ్ రామాంజనేయులు, టిడిపి నాయకులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



# అహోబిల క్షేత్రంలో రూపువే ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో రోప్ వే ఏర్పాటుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి .ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఏపీ పర్యాటక రంగం అభివృద్ధికి ఊతమిచ్చేలా కీలక అడుగు పడింది.



రోప్ వే

ఆంధ్రప్రదేశ్‌లో ఐదు దేవాలయాల వద్ద రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది .రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీకి కన్సల్టెన్సీ సర్వీసుల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నారు.ఈ మేరకు నేషనల్ హైవేస్ ఏపీలోని ఐదు ప్రాంతాల్లో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానిస్తున్నారు.మన జిల్లాలోని అహోబిలం క్షేత్రం, చిత్తూరుజిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ, విజయవాడ లోని భవానీ ద్వీపం, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఉన్నాయి. అహోబిలం దేవస్థానం పరిధిలో ఎగువ అహోబిలం నుంచి జ్వాల నరసింహస్వామి ఆలయం వరకూ 1.28 కిలోమీటర్లు మేర రోప్ వే ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అహోబిలం క్షేత్రంలో రోప్ వే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అహోబిల క్షేత్రంలో రోప్ వే ఏర్పాటుతో పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# జగదీష్ కరాటే రెఫరీగా ఎంపిక కావడం అభినందనీయం

**:- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



జగదీష్‌ను సన్మానించిన దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలుకు చెందిన జగదీష్ అంతర్జాతీయ స్థాయిలో కరాటే రెఫర్‌గా ఎంపిక కావడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. వరల్డ్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పరీక్షల్లో జడ్జిగా ఎంపికైన జగదీష్ అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో రెఫరీగా ఎంపికైన జగదీష్ కుమార్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ జగదీష్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో రెఫరీగా ఎంపికై ఈ ప్రాంతానికి గౌరవం తీసుకొచ్చారన్నారు. జగదీష్ అంతర్జాతీయ స్థాయిలో రెఫరీగా పలు దేశాల్లో పర్యటించే అవకాశం ఉందని దీనివల్ల తన శిష్యులకు కూడా సహాయ, సహకారాలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. చిన్నారులు కరాటేలో సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని దీనివల్ల చదువులోను రాణిస్తారని అన్నారు. జగదీష్ కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుకోవాలని టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత జగదీష్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అందించిన ప్రోత్సాహమే కారణమని తెలియజేశారు. మొదటి నుంచి తమకు అన్ని విధాల టీజీ వెంకటేష్ సహాయ, సహకారాలు అందిస్తున్నారని వివరించారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**– జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 14వ తేదీ సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# పార్వేటతో ముగిసిన కంబగిరిస్వామి బ్రహ్మోత్సవాలు

**అవుకుమేజర్,న్యూస్:**

ఆరు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన కంబగిరిస్వామి బ్రహ్మోత్సవాలు నేడు పార్వేటతో ఉత్సవాలు ముగిశాయి. టీడీపీ సీనియర్ నాయకులు, ఆలయ నిర్వాహకులు గూడాల మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌలిక వసతుల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, సి.ఐ మంజునాథ్ రెడ్డి, ఎస్.ఐ రాజారెడ్డి, పోలీసు సిబ్బందికి, ఆలయ అధికారులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, నాయకులు, అభిమానులకు, భక్తులకు, స్థానిక ప్రజలకు పేరుపేరునా గూడాల సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.



కంబగిరిస్వామి దర్శించుకుంటున్న గూడాల సోదరులు , పార్వేట నిర్వహిస్తున్న దృశ్యం

# కన్నుల పండుగగా శ్రీ కోన వెంకటేశ్వరుడి రథోత్సవం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

సి.బెళగల్ మండలం కృష్ణదొడ్డి గ్రామంలో ఆదివారం శ్రీ కోన వెంకటేశ్వరుడి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఐదురోజులుగా జరిగిన స్వామివారి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టత్మకంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అందులో భాగంగా 10న గురువారం స్వామి వారి గరుడోత్సవం, 11న శుక్రవారం స్వామి వారి కళ్యాణోత్సవం,12న బ్రహోత్సవంతో స్వామి వారికి విశిష్ట సేవలు అందించి అత్యంత వైభవంగా స్వామి వారి ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం 5:22నిమిషాలకు స్వామివారి రథోత్సవం వేలాది భక్తుల మధ్య వేద పండితుల మంత్రోచరణతో గోవిందా నమ స్మరణాలతో . స్వామివారి రథోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి రథోత్సవానికి రాత్రి నుండే భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకొని మొక్కులు చెలించి అత్యంత వైభంగా కన్నుల పండుగగా సాగిన స్వామి వారి రథోత్సవంలో పాల్గొనడం జరిగింది. రథోత్సవం సందర్భంగా ఏటువంటి అవాంఛనియ ఘటనలు జరగకుండా ఎస్ఐ. తిమ్మారెడ్డి భారీ బందోబస్తు నిర్వహించారు.



వైభవంగా సాగిన శ్రీ కోనవెంకటేశ్వరుడి రథోత్సవం

# దొంగలు బాబోయ్..దొంగలు..

**:- తాళం వేస్తే కన్నం పడుతుంది**
**:- బెంబేలెత్తుతున్న నగరవాసులు**
**:- ఆర్టీసీ డిపో మేనేజర్ ఇంట్లో చోరీ**
**:- 42తులాల బంగారం,వెండి,నగదు అపహరణ**



బీరువా పగలగొట్టిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గత కొంత కాలంగా కర్నూలు నగరంలోని హైవేకు దగ్గర లో ఉన్న ఇళ్లలో దొంగలు హల్‌చల్ చేసి ప్రజల సొమ్మును దోచుకెళుతున్నారు. నెల వ్యవధిలో ఆరు దొంగతనాలు. ఇల్లు విడిచి వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్న నగరవాసులు. రక్షణ కల్పించాలని పోలీసులను కోరుతున్న పలు కాలనీవాసులు. దొంగలపై దృష్టి సారించని పోలీసులు. నగరంలో గత కొంతకాలంగా హైవే రోడ్డు పక్కన ఉన్న కాలనీల్లో స్థానిక, అంతర్‌రాష్ట్ర దొంగలు దొంగతనాలకు పాల్పడుతూనే ఉన్నా దొంగలను పట్టుకుని సొమ్ము రికవరీ చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గత నెలరాజీవ్‌నగర్‌లోని ఓ ప్రభుత్వఉద్యోగి ఇంట్లో 4లక్షల నగదు, 4తులాల బంగారం, చెక్‌పోస్టు వద్దనున్న బద్రీనాథ్ నగర్‌లో ఒకే రోజు 4ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. గత కొద్ది రోజుల క్రితం గణేష్ నగర్‌లో వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్నా కేసులు నమోదవుతు న్యాయి తప్ప దొంగలు ఎలాంటి ఆధారాలు దొరకకుండ తప్పించుకు తిరుగుతున్నారు. వారిని పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా పెట్టకపోగా కట్టడికి ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణ ఆదివారం తెల్లవారుజామున నగరంలోని సాయివైభవ కాలనీ(గణేష్‌నగర్)లో జరిగిన భారీ దొంగతనం జరిగింది.. వివరాల్లోకి వెళితే కర్నూలు ఆర్టీసీ-2 డిపోలో పనిచేస్తున్న సద్దాం హుస్సేన్ తన కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో ఉన్న తన కూతురును చూసేందుకు శనివారం ఉదయం హైదరాబాద్‌కు వెళ్లాడు. అయితే ఆదివారం ఉదయం ఇల్లు శుభ్రం చేసేందుకు వచ్చిన పనిమనిషి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో సద్దాం హుస్సేన్‌కు ఫోన్ చేసి ఇంట్లో దొంగలు పడ్డారని చెప్పడంతో హైదరాబాద్ నుండి సద్దాం హుస్సేన్, కుటుంబ సభ్యులు బయలుదేరి కర్నూలులోని తమ ఇంటికి చేరుకున్నారు. అక్కడ భారీగా దొంగతనం జరిగిందన్న విషయం తెలుసుకున్న సద్దాం హుస్సేన్ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ శేషయ్య తన సిబ్బందితో కలిసి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఉన్న తలుపులు పగలగొట్టి బీరువా లాకర్ పగలగొట్టారని తెలుసుకున్న సిఐ డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి విచారణ చేపట్టారు. చుట్టుపక్కల సిసి కెమెరాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. దొంగలు సద్దాం హుస్సేన్ ఇంట్లో ఉన్న 42తులాల బంగారు, 250గ్రాముల వెండి పట్టీలు, దాదాపు రూ.50వేల నగదు ఎత్తుకెళ్లారని తెలిపారు. దొంగలు రాత్రి సమయంలో దొంగతనం చేయడానికి వచ్చిన దొంగలు ఇంట్లోనే మద్యం సేవించి దాదాపు 2గంటల పాటు ఇంట్లో ఉండి అన్ని సోదించినట్లు తెలుస్తోంది. ఇంటి యజమాని సద్దాం హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ శేషయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని త్వరలో దొంగలను పట్టుకుంటామని తెలిపారు.



దొంగతనం జరిగిన ఇల్లు



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ